




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 24 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2







## సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలి

**-ఈ నెల 24 శుక్రవారం సూర్యాపేట వాణిజ్య భవన్ చౌరస్తాలో ఏర్పాటు చేయు సంతకాల సేకరణలో ఆర్యవైశ్యులు భాగస్వామ్యం కావాలి**

భానుపురి/సూర్యాపేట టౌన్

ఎన్నో ఏళ్లుగా సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ కావాలని కలలు కంటున్న సూర్యాపేట ప్రాంత ప్రజల కలలు నిజం కావాలంటే పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, అలాంటి తరుణంలో హైదరాబాద్ మీదుగా సూర్యాపేట నుండి విజయవాడ కి వెళ్లే బుల్లెట్ ట్రైన్ ఇతర మార్గాల మీదుగా దారి మళ్లించేందుకు కొంతమంది కుట్రల పన్నుతు



న్నారని వారి కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత సూర్యాపేట జిల్లా ప్రజలపై ఉందన్నారు. ఈనెల 24 శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ వద్ద రైల్వే సాధన కొరకు జరుగుతున్న సంతకాల సేకరణ లో పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రైల్వే మార్గం వల్ల సూర్యాపేట జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు . ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు పోరాటాలు నిర్వహించినట్లుగానే, రైల్వే లైన్ సాధన కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఉద్యమించాలన్నారు. సూర్యాపేట పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఒక ఐదు నిమిషాలు సమయం కేటాయించి సంతకాల సేకరణ లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.






## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని 48, 17వ వార్డుల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అవసరమైన పత్రాలతో ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 75 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే ఫారాలు నింపించి ఆన్‌లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా డబుల్ ఓట్లను తొలగించే ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ చేపడుతుందని పేర్కొన్న ఆయన, ఆగస్టు 3వ తేదీ వరకు ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి పట్టణంలోని అన్ని వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను విస్తృతంగా పరిశీలి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,



48వ వార్డు కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, 17వ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, ధర్మ నాయక్, ఖాదర్, పప్పీ, ప్రవీణ్ కుమార్, రమేష్, కృష్ణ, మల్లయ్య, మన్సూర్, నరేష్, పవన్, వీరన్న, రమేష్, వార్డు ఆఫీసర్ నాగార్జున, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో లయన్స్ క్లబ్ సేవలను విస్తరింపచేయాలి




భానుపురి /సూర్యాపేట టౌన్

సమాజంలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరింప చేయాలని లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ కోడి సతీష్ కుమార్,సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ గుడిపూడి వెంకటేశ్వర్రావు, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్థానిక లయన్స్ సర్వీస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్పందన, ఎలైట్,స్ఫూర్తి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్ సభ్యులు మంచి లక్ష్యాలను ఎంచుకొని సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ స్పందన అధ్యక్షులుగా చీరాల వేణు, కార్యదర్శిగా వేదం శ్రీనివాస్, కోశాధికారిగా కుందం విష్ణు, లైన్స్ క్లబ్ ఆఫ్ ఎలైట్ అధ్యక్షులుగా మంచాల శ్రీనివాస్,సెక్రటరీగా పూర్ణ శశికాంత్, కోశాధికారిగా ఇమ్మడి శ్రీనివాస్, లైన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షరాలుగా మట్టిపల్లి సుమలత, కార్యదర్శిగా పగిళ్ల రేణుక, కోశాధికారిగా శోభా రాణిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ తోట శ్యాం ప్రసాద్, నిమ్మల పిచ్చయ్య, మిరియాల సుధాకర్, వెంపటి శబరినాథ్, ఉప్పల రాజేంద్రప్రసాద్, కొండ సంతోష్, త్రివేణి హరి, అలాసపోరి సుధాకర్ , యాదా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటను నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురం ప్రాంతంలో మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా మంజూరైన 5 లక్షలతో మురికి కాలువ (డ్రైనేజీ) నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డుకు విచ్చేసిన చైర్‌పర్సన్‌కు 24వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ లు శాలువాతో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ..పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సూర్యాపేటను నిర్మిం చేందుకు మున్సిపాలిటీ



నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారించేందుకు దోసపాడు ప్రాజెక్టును పునరుద్ధరించి, సూర్యాపేట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం అందించే దిశగా చర్యలు చేపడతామని చెప్పారు. సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు భాగస్వాములు కావాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కో మొక్క.. భవిష్యత్ తరాలకు భరోసా

**-సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య..**

భానుపురి /సూర్యాపేట టౌన్

పర్యావరణ పరిరక్షణే ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రం పాత ఎస్పీ కార్యాలయ ఆవరణలో వి ఆర్‌డిఆర్ ఇండోర్ స్టేడియం ఇంచార్జ్, జిల్లాకాంగ్రెస్‌పార్టీ నాయకులు అబ్బాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లా డుతూ.. పర్యావరణ సమతు ల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. దేశవ్యాప్తంగా పోలీసులు కూడా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని



వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులు వల్దాస్ శ్రీను (రెబల్),కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు పిడమర్తి నాగరాజు(డి ఆర్),శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నూర్ భాషా తెలంగాణ రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీగా జానీ బాయ్ నియామకం

భానుపురి /సూర్యాపేట టౌన్

నూర్ భాషా తెలంగాణ రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సూర్యాపేటకు చెందిన జానీ భాయ్ గురువారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 48 వ వార్డు కౌన్సిలర్



వెలుగు వెంకన్న , మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ ,నాయకులు పిల్లల రమేష్ నాయుడు, తండు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, అరవింద రెడ్డి, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్‌లో

## ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించవద్దు

భానుపురి/ సూర్యాపేట టౌన్

సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అధికారులను ఆదేశించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ విషయంలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. గురువారం సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఆర్టీసీ సీఐ సైదులు తదితర అధికారులతో కలిసి ఎస్పీ సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. బస్టాండ్‌లో బస్సుల రాకపోకల వల్ల తలెత్తుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రయాణికులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్టాండ్‌కు రెండు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం బస్సులు నేరుగా ప్రధాన రహదారిపైకి రావడం వల్ల రహదారిపై ప్రయాణించే వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నెల రోజుల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఈ ప్రక్రియలో పోలీసు శాఖ పూర్తి సహకారం



అందిస్తుందని, అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే పోలీసు శాఖే స్వయంగా రంగంలోకి దిగి చర్యలుచేపడుతుందని ఎస్పీ హెచ్చరించారు. బస్టాండ్ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండ టాన్ని గమనించిన ఎస్పీ, వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికా రులను ఆదేశించారు. ఇటీవల ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ నేపథ్యంలోబస్టాండ్ వద్ద ప్రయాణి కులు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగ కుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ పరిశీలనలో సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఆర్టీసీ సీఐ సైదులు, ఆర్టీసీ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



నీట్ పరీక్ష లీకేజ్ కి బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీ చార్జిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీక్‌లకు బాధ్యులపై చర్యలు తీసుకో వాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద వేలాది మంది విద్యార్థులు, యువత గుమిగూడారని అన్నారు. శాంతియుత నిరసన తెలియజేస్తున్న వారి పై పోలీసులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. పోలీసు దాడులు ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు పోలీసులు దారుణంగా వ్యవహరించడంతో పలువురు విద్యార్థులు, యువకులు గాయపడ్డారని, కొందరి పరిస్థితి విషమంగా ఉందన్నారు.పేపర్ లీక్‌లకు బాధ్యులను గుర్తించడంలో, విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి 65 కు సంబంధించి జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ సంయుక్తంగా పరిశీలించారు. జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిశితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులను నిర్దేశిత గడువులోగా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తదుపరి జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల రక్షణే ధ్యేయంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల సైన్ బోర్డులు, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులు, జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





భానుపురి /సూర్యాపేట రూరల్

సూర్యాపేట పరిధిలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని కలెక్టర్ అన్నారు. తనిఖీలో భాగంగా ముందుగా కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వెజిటబుల్ రూమ్, బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు నిల్వ చేసే గదులను పరిశీలించారు. సరుకుల నిల్వ విధానం, పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కూరగాయలను, సరుకులను నాణ్యత దెబ్బతినకుండా వెలుతురు తగులు విధంగా ఎత్తైన ప్రదేశంలో భద్రపరచాలని, గుడ్లను ఎక్కువ కాలం నిల్వ చేయకుండా అవసరానికి అనుగుణంగా స్టాక్ పెట్టుకోవాలని సూచించారు. వంటశాల, భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి గది పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు కొద్దిసేపు హిందీ పాఠాన్ని బోధించారు. విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలపై అవగాహన కల్పిస్తూ, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్, ప్లేగ్రౌండ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్లేగ్రౌండ్‌ను విస్తరించాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు. మెస్ కమిటీలు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ప్రతిరోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వాతావరణం కల్పించాలని, వారు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్లు, డోర్లు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే 15 రోజులలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు జూలై 28 వరకు గడువు

-అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-సెంటర్ కో-ఆర్డినేటర్ ఎం.డి. సలీం షరీఫ్

భానుపురి/కోదాడ:




తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు జూలై 28 చివరి తేదీ అని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ సెంటర్ కో-ఆర్డినేటర్ ఎం.డి. సలీం షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు.14 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు పదవ తరగతి ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. పదవ తరగతిలో ప్రవేశం పొందేందుకు టీసీ లేదా రికార్డు షీట్, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలని సూచించారు.ఇంటర్మీడియట్ ప్రవేశాలకు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.అభ్యర్థులు జూలై 28లోగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ సెంటర్‌ను సంప్రదించి అడ్మిషన్ పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు: 99124 51123 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## శ్రీ సంతోషి మాత దేవాలయంలో వారాహి మాత పూజలు





భానుపురి/సూర్యాపేట టౌన్

ఆషాడమాసా న్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంతోషమాత దేవాలయంలో సోమవారం వారాహి నవరాత్రి ఉత్సవాల లో భాగం గా 9 వ రోజు దండ నాద వారాహి గా అమ్మవారు పూజలు అందుకున్నది. దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వారాహి మాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు. వారాహిమత గొప్పదనాన్ని భక్తుల వివరించారు. శ్రీ చక్ర కుంకుమార్చన, పసుపు చామంతి పూల తో అర్చనను నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాష్ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, దేవర్శెట్టి సోమయ్య , వందనపు వెంకటేశ్వర్లు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం భక్తులు గజ్జి నవీన్, నీలిమ, తాళ్లపల్లి సత్యనారాయణ ,నీరజ, విద్య, విజయశ్రీ, ఓరుగంటి కనక రత్నం, నూక భవాని



రాణి, గుండా సువర్ణ, కర్నాటి సూర్య కళ, కక్కిరేణి పద్మ, మంత్రాల పద్మ, అశోక లక్ష్మి, కంచర్ల లీల, వీరవెల్లి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.